నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం, డిసెంబరు 22 2024 పేజీలు 8
గుంటూరు పల్నాడు

# 20 సూత్రాల అమలుకు పకడ్బందీగా చర్యలు

డిసెంబరు, భారత ప్రదాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ 2047 ఆకాంక్షకు అనుగుణంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సవార్ స్వర్ణాంధ్ర 2047 లక్ష్యానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టులు జిల్లాలో సక్రమంగా అమలు జరిగేలా అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.

- అధికారులను ఆదేశించిన కేంద్ర మంత్రి పెమ్మసాని
- వికసిత్ భారత్ ఆకాంక్షలకు అనుగుణంగా పని చేద్దాం
- సమీక్ష సమావేశం నిర్వహించిన కేంద్రమంత్రి






**గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక, సూర్య బ్యూరో**

శనివారం కలెక్టరేట్ లోని డీఆర్సీ సమావేశ మందిరంలో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టు అమలు తీరుపై జరిగిన సమీక్ష సమావేశంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, ఇరవై సూత్రాల కార్యాక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ , జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజ, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం, జల్ జీవన్ మిషన్, గ్రామ సడక్ యోజన, ప్రధాన మంత్రి అవాస్ యోజన అర్బన్, గ్రామీణ్, టిడ్కో ఇళ్ళ నిర్మాణం, అమృత్పథకం, లఖ్ పతిదీదీ, స్వయం సహాయ సంఘాలకు డ్రోన్ల పథకం, పీఎం ఫసల్ బీమా యోజన, యూరియా సబ్సిడీ, న్యూట్రిట్ బేస్డ్ సబ్సిడీ , జాతీయ ఆహార భద్రత పథకం మరియు గరీబ్ కల్యాణ్ అన్నయోజన , పీఎం స్యూర్య ఘర్, కుసుమ్, నేషనల్ గోకుల్ మిషన్, పాల ఉత్పత్తి, గుంటూరు నగరపాలక సంస్థలో మంచినీటి సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల పై సంబంధిత శాఖల అధికారులతో ఇరవై

మిగతా 3లో

# క్రీడలను ప్రోత్సహిస్తాం

- తెనాలిలో సువిశాల క్రీడా మైదానం ఏర్పాటు
- గ్రామీణ ప్రాంత రోడ్లు అభివృద్ధికి రూ 25 కోట్లు మంజూరు
- రూ. 3 కోట్ల అంచనాతో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం
- రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

క్రీడలను ప్రోత్సహిస్తూ తెనాలి పట్టణంలో సువిశాల క్రీడా మైదానం ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర పౌరసర ఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సంక్రాంతి లోపు పలు అభివృద్ధి పనులు పూర్తయ్యే విధంగా ఏర్పాట్లను పూర్తి చేస్తున్నాం అన్నారు.

**తెనాలి, మేజర్ న్యూస్**

పట్టణ అభివృద్ధి కోసం మంచి ప్రణాళిక సిద్ధం చేయబోతున్నాం. ఇందుకోసం మీరు కూడా కేటాయిస్తామన్నారు.తెనాలి గుంటూరు, విజయవాడ ప్రధాన రహదారులు

మిగతా 3లో




# పల్నాడు కలెక్టరేట్లో స్వచ్ఛంధ్ర నిర్వహణ

- పాల్గొన్న కలెక్టర్, పలువురు అధికారులు
- పరిసరాలను శుభ్రంగా ఉంచుదాం

**నరసరావుపేట, మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం నిర్వహించనన్న స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా శనివారం పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్బాబు కలెక్టరేట్ ప్రాంగణంలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో ముమ్మురంగా పాల్గొన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణం మొత్తాన్ని శుభ్రం చేశారు. స్వచ్ఛంద కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని అధికారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ గనూరే, జిల్లా రెవెన్యూ అధికారి మురళి వివిధ శాఖల అధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ సీఎం జగన్ 52వ జన్మ దిన వేడుకలు

**నియోజకవర్గ ఇంఛార్జి దొంతిరెడ్డి వేమారెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు.**

**మంగళగిరి వైస్సార్ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం**

**దాదాపు 100 మంది జగన్ అభిమానులు రక్తదానం.**



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

మంగళగిరి నియోజకవర్గ వైఎస్సార్సిపి కార్యాలయం లో శనివారం మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి 52వ జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కత్తిరించి స్వీట్లు పంపిణీ చేశారు. మెగా రక్తాదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భం గా మంగళగిరి నియోజక వర్గ ఇంఛార్జి దొంతిరెడ్డి వేమరెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా మెగా రక్తదానం శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి మరొకరి ప్రాణం నిలబెట్టేందుకు కృషి చేసిన కార్యకర్తకు, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. ప్రతి ఒక్క కార్యకర్తకి మేమంతా తోడుగా ఉంటాం. రైతు ధాన్యం గిట్టుబాటు ధర కోసం జిల్లా, రాష్ట్ర స్థాయిలో రైతుల కోసం పోరాటం చేశాం. ఈనెల 27వ తేదీన ప్రజలపై పడు తున్న విద్యుత్ భారం తగ్గించాలని 175 నియోజకవర్గాలలో జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్న మని తెలిపారు. మంగళగిరిలో ఈ నెల 27వ తేదీన పెరిగిన కరెంటు చార్జీలపై డి వో ఆఫీస్ లో వినతి పత్రాలు అందజేత కార్యక్రమం చేపడుతాం అన్నారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని మంగళగిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశాము ఇందులో వందలాదిగా రక్తం ఇవ్వటానికి కార్యకర్తలు అభిమానులు ముందుకు వచ్చారు. జగన్మోహన్ రెడ్డి కి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జగన్మోహన్ రెడ్డిని మరిచిపోలేని రీతిలో ఆయన కార్యక్రమాలు ప్రజల కోసం చేశాడు ఆయన తండ్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేశారు. రైతులు పక్షాన పేద ప్రజల కోసం చేసిన పరిపాలన ఏ ఒక్కరు మర్చిపోలేరు. గత ప్రభుత్వ పరిపాలన ఈ కూటమి ప్రభుత్వ పరిపాలన లో చాలా తేడా ఉంది అన్నారు. ప్రజలు దాన్ని గమనిస్తున్నారు. రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మరల జగన్మోహన్ రెడ్డి పరిపాలన వస్తేనే రైతులు కానీ పేద ప్రజలు కానీ సుఖ సంతోషాలతో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి ,మంగళగిరి, దుగ్గిరాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలకు ధ్యానం సమగ్రమైన పరిష్కారం

**-హెచ్ఎం ఘంటా నాగేశ్వరరావు**



నూజెండ్ల మేజర్ న్యూస్ :- మండలం పెద్దవరం గ్రామంలోని పాఠశాలలో ప్రపంచ మొట్టమొదటి ధ్యాన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఐక్యరాజ్యసమితి డిసెంబర్ 21ను ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ప్రపంచ ధ్యాన దినోత్సవ సందర్భంగా ఐక్యరాజ్యసమితిలో మన ఆధ్యాత్మిక గురువు పండిట్ రవిశంకర్ మొదటి ప్రసంగం చేయడం పట్ల భారతీయులుగా మనం గర్వించదగిన రోజని పాఠశాల హెచ్ఎం ఘంటా నాగేశ్వరరావు తెలియజేశారు. జీవితంలో రోజురోజుకీ పెరుగుతున్న ఒత్తిడి, హింస, సమాజంలో క్షీణిస్తున్న విశ్వాసాలు, పరస్పర సంబంధాలు వంటి ఆధునిక ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలకు ధ్యానం సమగ్రమైన పరిష్కారం చూపగలదని రవి శంకర్ తన ప్రసంగంలో తెలియజేసారని వివరించారు. ధ్యానం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులను చిన్ననాటి నుండే ధ్యానం పట్ల ఆకర్షితులయ్యేటట్టు ప్రోత్సహించాలని తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులచే ధ్యానం చేయించారు.

# అలుపెరగని పోరాటయోధుడు జగన్మోహన్ రెడ్డి

**గెలుపు ఓటములు రాజకీయాల్లో సహజం: కాసు**

**నవరత్నాలను సమర్థవంతంగా అమలు చేసింది ఒకే ఒక్కడు జగన్మోహన్ రెడ్డి**

**తండ్రి వైఎస్ లాగా తనయుడు కూడా ప్రజల గుండెల్లో నిలిచిపోతాడు**



**దాచేపల్లి మేజర్ న్యూస్**

దాచేపల్లి పట్టణంలో నారాయణపురం లోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురజాల మాజీ శాసనసభ్యులు కాసు. మహేష్ రెడ్డి ,పల్నాడు హాస్పిటల్ అధినేత డాక్టర్ చింతలపూడి. అశోక్ కుమార్ పాల్గొన్నారు. మాజీ సీఎం జన్మదిన వేడుకలు సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు దాదాపు 70 మందికార్యకర్తలు రక్తదానాన్ని చేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కాసు. మహేష్ రెడ్డి మాట్లాడుతూ గెలుపు, ఓటములు రాజకీయాలలో ఒక భాగమని అన్నారు. జగన్మోహన్ రెడ్డి వైయస్ రాజశేఖర్ రెడ్డి లాగా ప్రజల గుండెల్లో నిలిచిపోతాడని 40 సంవత్సరాల వయసులోనే పార్టీ స్థాపించి అతి చిన్న వయసులోనే ముఖ్యమంత్రి చేసిన ఘనత ఆయన సొంతం నవరత్నాలులో భాగంగా అన్ని సమర్థవంతంగా అమలు చేసి ప్రజల హృదయాల్లో నిలిచారని టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు ఒక్క పథకం కూడా అమలు చేయలేని ఘనత వారి సొంతం అని చంద్రబాబు మళ్ళీ ప్రజల్ని మరొకసారి గొర్రెలను చేశారని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వికలాంగుల పాఠశాలలో విద్యార్థుల చేత కేక్ కట్ చేయించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంచిపెట్టారు అనాథాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు పంచిపెట్టారు అనంతరం పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో దాచేపల్లి నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య వైఎస్ఆర్సిపి ఎగ్జిక్యూటివ్ మెంబర్ మందపాటి రమేష్ రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవళ్ళ రేవతి రఘు, షేక్ జాకీర్ హుస్సేన్ నడికుడి మాజీ సర్పంచ్ బురి విజయకుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కోటా కృష్ణ, టౌన్ కన్వీనర్ షేక్ సుభాని,నగర పంచాయతీ వైస్ చైర్మన్ ఖాదర్ భాష, కొప్పుల రవి, కౌన్సిలర్లు మందపాటి వీరారెడ్డి ఈదా వెంకట్రా రెడ్డి, పొందుగల సర్పంచ్ ఇమామ్ వలి, రామాపురం ఎంపీటీసీ వెంకటరెడ్డి, బొడ్డు నాగేశ్వరరావు, నాలం శ్రీనివాసరావు, గ్రామాలపాడు ఎంపీటీసీ ఆదం సాహెబ్, చాప శేషయ్య, ఎలగాల నరసింహారావు, పోలే సుధీర్, జంగా నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మొర్జంపాడు బీసీ హాస్టల్లో తాసిల్దార్ సందర్శన

**మాచవరం, మేజర్ న్యూస్**



మాచవరం మండలం మొర్జంపాడు బీసీ బాలురు హాస్టల్లో తనిఖీ నిర్వహించిన తహసిల్దార్ క్షమా రాణి శనివారం సందర్శించారు. ఆర్డీవో ఆదేశాల మేరకు బీసీ హాస్టల్లో విద్యార్థులకు అందుతున్న వసతి సౌకర్యాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ క్షమారాణి మాట్లాడుతూ విద్యార్థులు లైట్లు ఫ్యాన్లు సక్రమంగా లేవని పరిసరాలు పరిశుభ్రంగా లేవని 50 మందికి కూడా మూడు టాయిలెట్స్ ఉన్నాయని తమకు నిద్రపోవడానికి బెడ్స్ కూడా లేవని రాత్రి వేళల్లో పురుగు పుట్ట వస్తున్నాయని విద్యార్థులు ఆరోపించారు.

# నాణ్యత ప్రమాణాలతో ధాన్యం కొనుగోలు



**కనీస మద్దతు ధరలు :**

**సాధారణ రకం**

**75 కిలోలు : రూ.1725/-**

**100 కిలోలు. : రూ.2300/-**

**గ్రేడ్ "A" రకం**

**75 కిలోలు : రూ.1740/-**

**100 కిలోలు : రూ.2320/లకు**

**కొనుగోలు జరుగుతుందన్నారు.**

**క్రోసూరు, మేజర్ న్యూస్**

మండలంలో ఖరీఫ్-2024 సీజన్ లో 960 హెక్టార్లలో రైతులు వరి సాగు చేయడం జరిగిందన్నారు. ఈ వరి పంట ప్రస్తుతం కోత దశలో ఉన్నయని తెలిపారు.. మండలంలోని కొన్ని గ్రామాలలో వరి కోతలు కూడా ప్రారంభమైయ్యాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని రైతు సేవా కేంద్రాలను ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా గుర్తించి రైతులు ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యాన్ని అమ్ముకునే వీలును కల్పించడం జరిగింది. అయితే, ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యాన్ని మాత్రమే రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కనుక, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలియజేసారు.

## రైతులకు సూచనలు :

ఈ-పంట నందు నమోదు చేసుకొని ఈ-కేవైసీ కూడా పూర్తి అయిన రైతులు తమ ధాన్యమును రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి అమ్ముకొనవచ్చునన్నారు. రైతులు ముందుగా ఒక కిలో ధాన్యాన్ని రైతు సేవా కేంద్ర కేంద్రానికి తీసుకువెళ్లి, అందులో తేమ మరియు ఇతర నాణ్యత ప్రమాణాలను రైతు సేవా కేంద్ర సిబ్బంది ద్వారా పరీక్ష చేయించుకోనవలెనని చెప్పారు. ధాన్యంలో తేమశాతం 17 కన్నా మించి ఉన్నట్లయితే, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 శాతం కన్నా తక్కువ వచ్చిన తర్వాత తిరిగి తీసుకురావలెనని తెలిపారు. రైతులు గోనె సంచులు కానీ, హమాలీలు కానీ మరియు రవాణా కానీ వారి సొంతంగా ఏర్పాటు చేసుకుంటే, ప్రభుత్వ లెక్కల ప్రకారం అనగా...40 కిలోల ఒక గోనె సంచి కి రూ. 3.39/-, క్వింటాలుకు హమాలీ చార్జీ రూ. 17.17/- మరియు రవాణా చార్జీలు స్థానికంగా నిర్ణయించిన రేట్లు ప్రకారం ధాన్యం సొమ్ముతో కలిపి ఆధార్ నెంబర్ కు అనుసంధానిత రైతు ఖాతాలోకి నేరుగా చెల్లించబడుతుందనారు.

# మంగళగిరి నియోజకవర్గాన్ని నా గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటా..

ప్రజలు నాపై పెట్టిన బాధ్యతను తూచా తప్పకుండా నెరవేరుస్తా.
మంగళగిరిలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో మంత్రి నారా లోకేష్.
బాప్టిస్టుపేటలో క్రిస్మస్ స్టార్ ఆవిష్కరణ.
ఏపీఎస్పీ 6వ బెటాలియన్ క్యాంప్ సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేష్.

**మంగళగిరి మేజర్ న్యూస్ :**
నియోజకవర్గాన్ని తన గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటానని, ప్రజలు తనపై పెట్టిన బాధ్యతను తూచా తప్పకుండా నెరవేరుస్తానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. శుక్రవారం రాత్రి మంగళగిరి పట్టణంలో బాప్టిస్టుపేట, ఏపీఎస్పీ 6వ బెటాలియన్ క్యాంప్ లో ఏర్పాటుచేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొని సందడి చేశారు. బాప్టిస్టుపేట యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 45 అడుగుల అతిపెద్ద క్రిస్మస్ స్టార్ ను మంత్రి లోకేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. క్రైస్తవ సోదరులకు మంత్రి లోకేష్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. క్రిస్మస్ అంటే మనదగ్గర ఉంది లేనివాళ్లకు ఇవ్వడం.. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడం. 2019లో 21 రోజుల ముందు మంగళగిరి నియోజకవర్గానికి వచ్చా. నేనేంటో మీకు తెలియదు. మీరేంటో నాకు తెలియదు. ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయాను. తర్వాత ఎక్కడికీ వెళ్లకుండా కసితో పనిచేశా. 2024 ఎన్నికల్లో భారీ మెజార్టీతో ప్రజలు నన్ను ఆశీర్వదించారు. దేవుడు ఒక్కొక్కరికి ఒక్కో కష్టం పెడతాడు. పరీక్షను జయించే శక్తి కూడా ఇస్తాడు. నేను 5 ఏళ్లు కష్టపడ్డా. నాపై అక్రమంగా 23 కేసులు పెట్టారు. 226 రోజుల పాటు 3,132 కి.మీల పాదయాత్ర చేశా. ఇప్పుడున్న తరం చిన్న ఎగ్జామ్ ఫెయిల్ అయితేనే ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. అందరూ ధైర్యంగా ఉండాలి. ఏసుప్రభు అందరం కలిసిమెలిసి ఉండాలని చెప్పారు.




కష్టాల్లో ఉన్నవారిని వ్యక్తిగతంగా ఆదుకోవాలి. కలిసికట్టుగా ఉంటే సమాజంలో విప్లవం వస్తుంది. 2024 ఎన్నికల్లో అది చూశాం అన్నారు.

## యుద్ధప్రాతిపదికన ఇళ్ల పట్టాలు మంజూరు

గత 6 నెలల కాలంలో మంగళగిరి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. యుద్ధప్రాతిపదికన ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తాం. ఇప్పటికే పనులు ప్రారంభించడం జరిగింది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీరు అందించడంతో పాటు అండర్ గ్రౌండ్ పవర్, గ్యాస్ అందిస్తాం. కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు చేపడతాం. నియోజక వర్గవ్యాప్తంగా 85 పార్కులను అభివృద్ధి చేస్తాం. ఇప్పటికే అందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభించాం. అన్నీ క్రమపద్ధతిలో చేస్తాం. గత ఎన్నికల్లో నాకు అండగా నిలబడ్డారు. అందువల్లే కేబినెట్ లో మంగళగిరి నియోజకవర్గం గురించి పోరాడగలుగుతున్నా. ఇప్పటికే వంద పడకల ఆసుపత్రి మంజూరు చేయడం జరిగింది. నియోజకవర్గంలో అనేక కంపెనీలు రాబోతున్నాయి. యువతకు స్థానికంగానే ఉద్యోగాలు కల్పిస్తామని లోకేష్ వెల్లడించారు.

## ఆంధ్రరాష్ట్ర పోలీసులకు పూర్వవైభవం తీసుకువస్తాం

ఏపీఎస్పీ 6వ బెటాలియన్ క్యాంప్ లో ఏర్పాటుచేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. 1995లో ఆంధ్రరాష్ట్ర పోలీసులు నెం.1గా ఉండేవారు. గడచిన ఐదేళ్లలో గత ప్రభుత్వం పోలీసు వ్యవస్థను వ్యక్తిగత కక్ష సాధింపు కోసం వాడుకున్నారు. నాపై అక్రమంగా 23 కేసులు నమోదు చేశారు. ఆంధ్రరాష్ట్ర పోలీసులకు పూర్వవైభవం తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉంది. మన బెటాలియన్ రాజధానిలో ఉంది. రాబోయే రోజుల్లో మన బెటాలియన్ కీలకపాత్ర పోషిస్తుంది. పోలీసులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తామని, గత ప్రభుత్వ పెండింగ్ బకాయిలు చెల్లిస్తామని లోకేష్ తెలిపారు. సెమీ క్రిస్మస్ వేడుకల్లో కూటమి నేతలతో పాటు ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

---

### విభావా టెక్నికల్ ఈవెంట్‌లో వర్శిటీ

# విద్యార్థులకు పతకాలు



**ఏ ఎన్ యు /పెదకాని, మేజర్ న్యూస్:-**
విజయవాడలోని సిద్ధార్థ కాలేజీలో నిర్వహించిన విభావా టెక్నికల్ ఈవెంట్‌లో యూనివర్శిటీ సైన్స్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు అనేక పురస్కారాలను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. గంగాధరరావు విద్యార్థులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల సృజనాత్మకతను, ప్రతిభను వెలుగులోకి తీసుకురావడంలో సహాయపడతాయన్నారు. మీ కృషి, పట్టుదలతో విశ్వవిద్యాలయ ప్రతిష్ఠను మరింతగా పెంచారని అన్నారు. టెక్నికల్ క్విజ్‌లో పి.దుర్గ చంద్, జి.అశోక్ కుమార్, వై.ఉమానందన్ లు టెక్నికల్ క్విజ్‌లో మొదటి బహుమతి గెలుచుకున్నారు. పి.సుధారాణి, ఈ.ప్రీతీ, సి.హెచ్.సాయి సింధూజాకు ద్వితీయ బహుమతి పొందారు. పేపర్ ప్రెజెంటేషన్, కోడింగ్ , డీకోడింగ్ లో ఆర్. కీర్తి మిస్ విభావగా, బి .లక్ష్మీ దేవి మొదటి బహుమతి పొందారు. ఈ అభినందన సభలో డా. కె. లావణ్య, డా.యు.సూర్య కామేశ్వరి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# చిలువూరులో రెవెన్యూ సదస్సు.

**దుగ్గిరాల, మేజర్ న్యూస్**



దుగ్గిరాల మండల పరిధిలోని చిలువూరు గ్రామంలో శనివారం రెవిన్యూ సదస్సును నిర్వహించారు. రైతుల వద్ద నుంచి భూ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. తొమ్మిది అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఐ .సునీత, ఇంచార్జ్ ఎంపీపీ షేక్. జబీన్, కేసం నేని శ్రీ అనిత, సర్పంచ్ చిలువూరు మాణిక్యం ఎంపిటిసి మరియు రోజమ్మ, యేళ్ల జయలక్ష్మి, తోటకూర సీతారామయ్య, ఎండి నిజాముద్దీన్, సర్వేయర్ గోపాల్ రావు, ప్రశాంతి, ఆర్ఐ త్రివేణి, వీఆర్వో బాబురావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్

**గుంటూరు మేజర్ న్యూస్:**
ఎస్.ఎఫ్.ఐ ( స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) వారి ఆధ్వర్యంలో ఎన్నారై నూకవరపు శ్రీకాంత్ ఆర్థిక సహాయంతో గుంటూరు చౌత్రా సెంటర్లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నిష్ణాతులైన అనుభవం కలిగిన ప్రభుత్వ ఉపాధ్యాయులచే రూపొందించబడిన స్టడీ మెటీరియల్ ను ఉచితంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం డి. ఖాసిం మాట్లాడుతూ తమ పాఠశాలలోని 95 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం ఎంతో అభినందనీయమని అన్నారు. విద్యార్థులందరూ ఈ స్టడీ మెటీరియల్ ఉపయోగించుకొని పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించే విధంగా కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా పదో తరగతి విద్యార్థులకు ఉపయోగకరమైన మెటీరియల్ అందించినందుకు ఎన్.ఆర్.ఐ శ్రీకాంత్ మరియు ఎస్.ఎఫ్.ఐ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ గుంటూరు నగర అధ్యక్ష, కార్యదర్శులు యశ్వంత్ మరియు సమీర్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్య పరిష్కరించడంలో




ఎస్ఎఫ్ఐ ఎప్పుడు ముందుంటుందని, పదో తరగతి విద్యార్థులకు ఉపయోగకరమైన యూ.టీ.ఎఫ్ మెటీరియల్ అనేక ప్రభుత్వ పాఠశాలలో పంపిణీ చేయడం జరిగిందని, విద్యార్థులు ఈ మెటీరియల్ ను ఉపయోగించుకుని పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో సర్దుబాటు చార్జీల పేరుతో భారాలు : సిపిఎం

**గుంటూరు మేజర్ న్యూస్ :**
ప్రజలపై సర్దుబాటు చార్జీల భారాన్ని వేయడాన్ని నిరసిస్తూ పాత గుంటూరు శాఖ ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సెంటర్ , అంకమ్మ గుడి సెంటర్, మణి హోటల్ సెంటర్లలో మూడు చోట్ల సిపిఎం ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ కరెంటు బిల్లులను తగలబెట్టే కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అరుణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సర్దుబాటు చార్జీల, పేరుతో భారాలు వేయటం ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని ప్రధాని ఒప్పందాలను రద్దు చేయాలని ప్రజల పైన భారాలు వేయడాన్ని ఆపాలని లేకుంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని అన్నారు సిఐటియు జిల్లా నాయకులు డి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మీటర్లు బిగించటాన్ని వ్యతిరేకించండి పగలగొట్టండి అని చెప్పినటువంటి వాళ్లే ఈరోజు మీటర్ల బిగించడానికి



సిద్ధమయ్యారని వ్యవసాయం పంప్ సెట్లకు, ఆఫీసుల్లో, షాపుల్లో బిగించారని ఇప్పుడు ఇళ్లల్లో బిగించడానికి సిద్ధమయ్యారని వీటిని ప్రజలు ఎదుర్కోవాలని బిగించకుండా అడ్డుకోవాలని ప్రజలు చైతన్యవంతం అయితే ప్రభుత్వ ఆలోచనను తిప్పికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమాలు శాఖ కార్యదర్శి ఎస్ కార్తీక్ సిపిఎం నాయకులు కె. గంగాధర రావు జే. నాంచారయ్య ముఠా గంగాధరరావు మురళీకృష్ణ జి రమణ ఎం కృష్ణకుమారి నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ వికాసానికి విద్యార్థులు దోహదపడాలి

**దేశ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు నడవాలి**

**చెడు వ్యసనాల జోలికి వెళ్లి జీవితాలు పాడు చేసుకోవద్దు**

**సైబర్ క్రైమ్ డ్రగ్స్ వంటి వాటిపై అప్రమత్తంగా ఉండాలి**

**ఇంజనీరింగ్ విద్యార్థులకు డీజీపీ ద్వారకా తిరుమలరావు సూచన**

ఏ ఎన్ యు/ పెదకాకాని, మేజర్ న్యూస్:-

సమాజ వికాసం భవిష్యత్ తరాలకు ఎంతో అవసరమని అందుకు తగినట్లుగా నేటితరం విద్యార్థులు అడుగులు వేయాలని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) సిహెచ్ .ద్వారకా తిరుమలరావు సూచించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోని కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో శనివారం ఇండక్షన్ అండ్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ జరిగింది. ఈ కార్యక్రమానికి డీజీపీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సైబర్ క్రైమ్‌లు, సైబర్‌టాక్‌లు, డ్రగ్స్ ముప్పు వంటి ముఖ్యమైన సమస్యలపై అవగాహన కల్పించారు. నేడు తెలిసి తెలియని వయసులో విద్యార్థులు, యువత చెడు వ్యసనాల వైపు పయనిస్తూ%శీ%డటం బాధాకరమన్నారు. సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న చెడు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. అలాగే డిజిటల్ యుగంలో అప్రమత్తత యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు. విద్యార్థులు తమతో సమాజాన్ని రక్షించుకోవడానికి బాధ్యతాయుతమైన ప్రవర్తనను అలవర్చుకోవాలని కోరారు. ఇన్చార్జి వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.గంగాధరరావు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతల యొక్క ప్రాముఖ్యతను, భవిష్యత్తును రూపొందించడంలో వాటి పరివర్తన



పాత్రను వివరించారు. విద్యార్థులు వినూత్న పరిష్కారాలను అన్వేషించాలని, సాంకేతిక పురోగతికి సహకరించాలని ఆయన ప్రోత్సహించారు. ప్రపంచం వేగంగా అభివృద్ధి చెందుతుందని, అందులో అపార ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. ఏదైనా ఒక ఉద్యోగం తోనే సరిపెట్టుకోక సమాజ స్థితిగతులు మార్చే వారిగా విద్యార్థులు ఎదగాలని సూచించారు. అంతర్జాతీయంగా వ్యాపార లావాదేవీలు పరిగణలోకి తీసుకొని అమెరికాతో చైనాకు ఉన్న వైరం, అమెరికాలో సింగపూర్, మలేషియా, బ్రూనే వంటి దేశాల వ్యాపార మార్గాలు పరిగణలోకి తీసుకోవాలన్నారు. చిన్న దేశాలుగా ఉన్న ఈ మూడు దేశాలు భారతదేశానికి మించిన వ్యాపారాలు అమెరికాతో జరుపుతున్నట్లు వివరించారు. దేశాన్ని ప్రధాని మోడీ,రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులు అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. 2047 అంటూ కేంద్రం, స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 అంటూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న అభివృద్ధి ప్రణాళికలో భవిష్యత్తును దేశ భవిష్యత్తును ముందుకు నడిపిస్తున్నాయని వివరించారు. భవిష్యత్తు వారదులుగా మనం తెలుసుకోవాల్సిన అంశాలను విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకోవాలని సూచించారు. విశ్వవిద్యాలయంలో ఎటువంటి ర్యాగింగ్ లేదని చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కు పాద మోపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన స్కిల్ ఓరియెంటెడ్ కార్యక్రమాలను, పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణ తరగతులను, ఉద్యోగాలు పొందేందుకు క్యాంపస్ డ్రైవ్ ను నిరంతరం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అయితే విద్యార్థులు దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇన్చార్జి రెక్టార్ ఆచార్య కే .రత్న షీలామణి మాట్లాడుతూ సమాజాభివృద్ధి, దేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర కీలకమన్నారు. వాస్తవ ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవటానికి వారి జ్ఞానం, నైపుణ్యాలను అందించడానికి విద్యార్థులను చొరవ చూపాలన్నారు. ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం మాట్లాడుతూ సమయపాలన, క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు విద్యావిషయక సాధనలు, వ్యక్తిగత ఎదుగుదల మధ్య సమతుల్యతను కొనసాగించాలని కోరారు. తల్లిదండ్రుల ఆశలను కొనసాగించేలా ఎదగాలన్నారు. ఎటువంటి చెడు వ్యసనాలు జోలికి వెళ్ళొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.సిద్దయ్య, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం. గోపికృష్ణ, డాక్టర్ డి.చంద్రమౌళి లు ఇంజనీరింగ్ విద్యార్థులు ఉన్నత శిఖరాల అధిరోహించేలా ఎదగాలని ఆకాంక్షించారు.

## ప్రజల సంక్షేమం కూటమి ప్రభుత్వం లక్ష్యం

క్రోసూరు, మేజర్ న్యూస్

బెల్లంకొండ,అచ్చంపేట మండలాలకు మంజూరైన సిఎం ఆర్ ఎఫ్ చెక్కులను పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పంపిణీ చేశారు.ఆరు మందికి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సిఫారసు లేఖ ద్వారా మంజూరైన 5,69,736 రూపాయల విలువైన చెక్కులను అందించారు. అనారోగ్యం భారిన పడిన పేదలకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు.పేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. సిఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేశారు. బెల్లంకొండ మండలం, పమిడిపాటి శ్రీనివాసరావు మాచాయపాలెం గ్రామం 67205 లు, అచ్చంపేట మండలం.- షేక్ బడేభి.మాదిపాడు గ్రామం 30,000 రూపాయలు, అచెంపేట కు చెందిన వెంపాటి నాగేశ్వరరావుకు 1,62,000 రూ., దొండేటి ఇన్యాసమ్మకు, 81000 రూపాయలు., తాళ్లచెరువు గ్రామానికి చెందిన యేరువ రాజమ్మకు 229531 రూపాయలు అందజేశారు.

## పిట్స్ కళాశాలలో గూగుల్ స్పెల్లింగ్ ఏఐ పైలెట్ ప్రాజెక్టు ప్రారంభం

దుగ్గిరాల, మేజర్ న్యూస్ .

దుగ్గిరాల మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో గల ప్రియదర్శిని ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం గూగుల్ స్పెల్లింగ్ ఏఐ పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించారు. గత రెండు రోజులుగా కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ప్రాజెక్టుపై శిక్షణ కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ చందు రామారావు ,కార్యదర్శి చందు విజయలక్ష్మి లఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమంలో గూగుల్ సహకారంతో ఈ ప్రాజెక్టు ద్వారా యువతకు సాంకేతిక పరిజ్ఞానంలో శక్తివంతం చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ అధికారులు కే మోజేష్ ,శివ, కళాశాల ప్రిన్సిప.ల్స్ ,ఎస్వీ పవన్ కుమార్, టి ,రాఘవేంద్ర విష్ణు ,డాక్టర్ ఎ శ్రీకాంత్ బాబు ,ఏ కృష్ణమోహన్ ,చందు ఢిల్లీ పోలీస్ ,బి .జీవన్ కుమార్, కె కిరణ్ కుమార్, కె .లలిత బాబు, ఎల్. శ్రీనివాసరావు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## అన్న క్యాంటీన్లలో శుచి, శుభ్రతతో ఆహారం అందించాలి

### నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పేదలకు రూ.5కే ఆహారం అందించేందుకు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లలో శుచి, శుభ్రతతో ఆహారం అందించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అక్షయపాత్ర, జిఎంసి ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. శనివారం కమిషనర్ జెకెసి రోడ్ లోని అన్న క్యాంటీన్, కృష్ణబాబు నగర్, ఎస్వీఎన్ కాలనీ, అడవితక్కెల్లపాడు ప్రాంతాల్లో పర్యటించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ తొలుత అన్న క్యాంటీన్ ని పరిశీలించి, పరిసరాలు పరిశుభ్రంగా లేక పోవడం, సంప్ శుభ్రం చేయకపోవడం, డ్రైన్ బ్లాక్ గమనించి, సంబందింత సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. 2 రోజుల్లో తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్షయపాత్ర సిబ్బంది స్థానిక జిఎంసి అధికారులతో సమన్వయం చేసుకోవాలని, క్యాంటీన్ కు వచ్చే వారికి మంచి వాతావరణంలో ఆహారం అందించాలన్నారు. ఆహారం తీసుకుంటున్న ప్రజలతో నేరుగా మాట్లాడి ఆహార నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకొన్నారు. అనంతరం కృష్ణబాబు నగర్ లో పర్యటించి, ప్రతి



ఇంటికి ట్యాప్ కనెక్షన్ అందించాలని, ఎమినిటి కార్యదర్శులు తమ సచివాలయం పరిధిలో ఇంటింటి సర్వే చేసి, అనధికార ట్యాప్ కనెక్షన్లు తొలగించడం, వివిధ కేటగిరీలుగా నూతన కనెక్షన్ల మంజూరు చేయాలని ఆదేశించారు. అడవితక్కెల్లపాడు రోడ్ లో నూతనంగా నిర్మాణం చేసిన సిసి డ్రైన్ ను పరిశీలించి, అనుమతులు లేకుండా డ్రైన్ లో పైప్ లు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిఈఈని ఆదేశించారు. ఎస్వీఎన్ కాలనీలో ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసిన భవనాన్ని పరిశీలించి, జిఎంసి నుండి పొందిన ప్లాన్, సెట్ బ్యాక్ కొలతలను తనిఖీ చేసి, తదుపరి అనుమతులపై పట్టణ ప్రణాళిక అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.పర్యటనలో డిఈఈ వెంకటేశ్వరరావు, ఏసిపి రెహ్మాన్, టిపిఎస్ సత్యనారాయణ,

## పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్ కే దక్కింది

గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:

భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ అందించలేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజల పక్షపాతిగా నిలిచారని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు అన్నారు. శనివారం జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా సంపత్ నగర్ లోని మేయర్ క్యాంపు కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి, పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, సంక్షేమ పాలనకు చిరునామాగా జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో పరిపాలన అందించారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి వారి ఇంటి వద్దకే అందించారన్నారు. అవ్వాతాతలకు పెన్షన్ పెంపు, ప్రజారోగ్యం కోసం కృషి చేసే కార్మికులకు జీతాల పెంపు చేసి తను వారి పక్షపాతినని చాటారన్నారు. కరోనా వంటి విపత్కర సమయంలో కూడా ఏ సంక్షేమ పథకం నిలుపుదల చేయకుండా ప్రతి ఒక్కరికి పథకాలు అమలు



చేశారన్నారు. కార్యక్రమంలో వై.యస్.ఆర్.సి.పి 20వ డివిజన్ అధ్యక్షులు కంతేటి శ్యాం శేకర్,ఖాజా మొహిద్దీన్, నరసారెడ్డి, రవిశంకర్, వాసు, జెట్టి మురళి, రామరాజు, నాగిరెడ్డి, శివా రెడ్డి, నాయక్, నాగూర్, కరీం, కానుకల శివ, పల్లపు దుర్గాప్రసాద్, బాషా, కవిత, ఫాతిమా తదితరు పాల్గొన్నారు.

# సేవా సంస్థలు ఐక్యంగా కృషి చేయాలి

## -వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి, జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు

**గుంటూరు మేజర్ న్యూస్:**

గుంటూరు నగరంలోని సేవా సంస్థలన్నీ ఐక్యంగా కృషి చేసి, అనాధలు, నిర్భాగ్యులు, మానసిక వికలాంగుల అభ్యున్నతి కోసం ప్రయత్నించాలని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి పేర్కొన్నారు. శనివారం గుంటూరులోని గోరంట్ల వద్ద గల కార్మెల్ సేవా సదన్ ప్రాంగణంలో జరిగిన సేవా సంస్థల ఆత్మీయ సదస్సులో కార్మల్ సేవా సదన్ వ్యవస్థాపకులు జాక్ క్లమాకస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.




వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ అత్యధిక అసమానతలు గల భారత సమాజంలో కడు పేదలు, నిర్భాగ్యుల కోసం సేవా సంస్థలు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

కార్మెల్ సేవా సదన్ గత రెండు దశాబ్దాలుగా దాదాపు 400 మంది మానసిక వికలాంగులకు ఉచితంగా భోజన, వసతి, ఆరోగ్య సదుపాయాలు కల్పించడం హర్షనీయమన్నారు.కార్మెల్ సేవా సదన్ ను ప్రారంభించిన జాక్ క్లమాకస్ ధన్యజీవి అని, ఎంతోమంది నిరాశ్రయులకు ఆసరా కల్పించారని తెలిపారు.గుంటూరు నగరంలోని దాతృత్వం గల వ్యక్తులు, సంస్థలు ముందుకు వచ్చి కార్మెల్ సేవా సదన్ మానసిక వికలాంగుల ఆశ్రమాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు.కార్మెల్ సేవా సదన్ వ్యవస్థాపకులు జాక్ క్లమాకస్ మాట్లాడుతూ మనిషి భౌతిక అవసరాలకు ఇచ్చే ప్రాధాన్యత కన్నా ఆత్మ సంతృప్తిని పొందే సేవా కార్యక్రమాల ద్వారా మరింత సంతృప్తిని పొందగలమని తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా వేలాదిమంది మానసిక వికలాంగులకు సేవలు అందించడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని వివరించారు. కార్మెల్ సేవాసదనకు 50 సెంట్లు భూమిని అందించిన పూర్వ సర్పంచ్ కందుల సుబ్బారావుకు, 70 లక్షల రూపాయలతో భవనాలను నిర్మించి ఇచ్చిన ఫాదర్ అల్లం రాయప్ప రెడ్డికి, ప్రహరీ గోడ నిర్మాణానికి 10 లక్షలు వెచ్చిస్తున్న శర్వాణి రెడీమిక్స్ అధినేత పెద్దిరెడ్డి గోపాల్ రెడ్డికి, నిరంతరం సహాయ సహకారాలు అందిస్తున్న మానవత, నేస్తం ఫౌండేషన్, కోవిడ్ ఫైటర్స్, రుద్రా చారిటబుల్ ట్రస్ట్, అమ్మానాన్న చారిటబుల్ ట్రస్ట్ లకు కృతజ్ఞతలు తెలిపారు.మానవత సంస్థ చైర్మన్ పావులూరి రమేష్ ప్రసంగిస్తూ కుల మతాలకు అతీతంగా మానవతా దృక్పథంతో పనిచేస్తున్న సంస్థల కృషి అద్వితీయమన్నారు. నేస్తం సహ వ్యవస్థాపకులు టి ధనుంజయ రెడ్డి ప్రసంగిస్తూ త్వరలో ప్రహరీ గోడ నిర్మాణం పూర్తయిన అనంతరం స్థానిక శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు చేతులు మీదగా ప్రారంభించుకుంటామని వివరించారు. గోరంట్ల పూర్వ సర్పంచ్ కందుల సుబ్బారావు ప్రసంగిస్తూ కార్మెల్ సేవా సదన్ మరింత అభివృద్ధి కావడానికి కావలసిన రోడ్ల నిర్మాణం, మొక్కల పెంపకం, సిమెంటు బల్లలు లాంటివి కల్పిస్తామని హామీ ఇచ్చారు. కోవిడ్ ఫైటర్స్ వ్యవస్థాపకులు అల్లా బక్షు ప్రసంగిస్తూ గత నాలుగు సంవత్సరాలుగా 150 మంది మానసిక వికలాంగులను కార్మెల్ సేవా సదన్ లో చేర్పించి ఆదుకున్నామన్నారు. దాతల సహకారంతో నూతన అంబులెన్స్ కొనుగోలు చేస్తున్నామని, గుంటూరు నగర పేద ప్రజలకు అందుబాటులో ఉచితంగా సేవలు అందిస్తామన్నారు. రుద్రా చారిటబుల్ ట్రస్ట్ సుభాని మాట్లాడుతూ కోవిడ్ సమయంలో వేలాది మందికి దహన సంస్కారాలు చేయడం ద్వారా కార్మెల్ సేవా సదన్ పరిచయం అయ్యిందని, కార్మెల్ సేవ సదన్ నిర్భాగ్యులకు వేదికగా మారిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతలపాటి ఆంజనేయులు, రామినేని వెంకట్రావు, అమ్మానాన్న చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ ఎం రామాంజనేయులు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్ వీర ప్రకాష్ మానవత ఆధ్వర్యంలో కీ.శే. ఇనపూడి వెంకటకృష్ణారావు జ్ఞాపకార్థం నెల రోజులకు సరిపడే నిత్యవసర సరుకులు బహుకరించడమైనది.

నాగార్జున సాగర్ కుడి కాలువ ప్రాజెక్ట్

## కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవం

ఇరగేషన్ ఏస్ఈ కృష్ణమోహన్

పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేత.

**దాచేపల్లి మేజర్ న్యూస్**



దాచేపల్లి మానవ నిర్మితమైన నాగార్జునసాగర్ కుడి కాలువ సాగునీటి యాజమాన్య కమిటీలకు సంబంధించిన నాగార్జున సాగర్ కుడి కాలువ ప్రాజెక్ట్ కమిటీలకు చైర్మన్ వైస్ చైర్మన్ ల పదవులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఇరిగేషన్ సర్కిల్ ఏస్ఈ కృష్ణమోహన్ తెలిపారు. నాగార్జున సాగర్ కుడి కాలువ ప్రాజెక్ట్ కమిటీ పిసి లకు సంబంధించి శనివారం ప్రాజెక్ట్ కమిటీ ఎన్నికలు కలెక్టరేట్ లో నిర్వహించగా పిసి లకు చైర్మన్, వైస్ చైర్మన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రాజెక్ట్ కమిటీకి చైర్మన్ గా పులుకూరి కాంతారావు , వైస్ చైర్మన్ గా ఉప్పలపాటి చక్రపాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఇరిగేషన్ సర్కిల్ ఏస్ఈ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందజేసారు. ఈ కార్యకమంలో గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, శాసన మండల సభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ నిర్వహించిన : ఎం వి ఐ



మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ : మాచర్ల పట్టణంలోని సాగర్ రోడ్ లో గల ఆర్టీసీ డిపో ఎదురు శనివారం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేషురెడ్డి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి జరిమానా విధించారు. అటుగా పొలం పనులకు వెళ్తున్న ఆటోలను ఆపి ఆటో డ్రైవర్లకు పరిమితికి మించి ఎక్కించుకో రాదని డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండా లని పత్రాలు సరిగ్గా లేకుంటే ప్రమాదాలు జరిగినప్పుడు ప్రమాద బీమా అందదని కౌన్సిలింగ్ ఇచ్చారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.ఐ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వినుకొండ

– రోడ్డు ప్రమాదం ఆర్టీసీ బస్సు ఇసుక టిప్పర్ ఢీ.

**వినుకొండ మేజర్ న్యూస్**



వినుకొండకర్నూలు- గుంటూరు రహదారిపై తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం హిందూ పురం నుండి ఆటోనగర్ వెళుతున్న సూపర్ డీలక్స్ బస్సు అమరావతి నుండి వినుకొండకి వస్తున్న ఇసుక లోడు లారీ కర్నూల్ గుంటూరు రహదారిపై ఈపూరు మండలం బోడే శంభుని వారి పాలెం వద్ద ఎదురెదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఇసుక లోడుతో వస్తున్న టిప్పర్ ఢీకొట్టగా ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. సమాచారం తెలుసుకున్న వినుకొండ ఆర్టీసీ డిపో STI ధనలక్ష్మి, SDI MLS నాయక్ సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులకు సమాచారం తెలిపారు సమాచారం తెలుసుకున్న ఈపూరు ఎస్సై ఉమామహేశ్వరరావు కేసు నమోదు చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## క్రీస్తు రక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు

**వినుకొండ మేజర్ న్యూస్**



శనివారం వినుకొండ పట్టణం లోనే ఆజాద్ నగర్ లోనే క్రీస్తు రక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిమి క్రిస్టమస్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు జంగా కృష్ణ మాట్లాడుతూ ఏసుప్రభు చెప్పినట్లుగా నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని ఏసుప్రభు చెప్పియున్నాడు అంతేకాకుండా ఈ లోకానికి ప్రేమ కరుణ దయ అందించాడు యేసు చెప్పినట్లుగా మనందరం ఒకరికొకరు ప్రేమ కలిగి ఉండాలి అన్నారు ఈ కార్యక్రమంలో పసుపులేటి శ్రీనివాసులు కూడా జ్ఞాపకం చేసుకున్నారు అంతేకాకుండా రొట్టెలను పళ్ళు కాయలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పెనుమాల బసవయ్య బి రోశయ్య, పద్మ ఏసమ్మ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## బ్రాహ్మణపల్లి మైనర్ కాలవను పరిశీలించిన అధికారులు, ప్రజా సంఘాలు, రైతులు



**వినుకొండ మేజర్ న్యూస్**

కొండ్రముట్ల నుండి మైనర కాలవ బ్రాహ్మణపల్లి విఠం రాజు పల్లి చివరి వరకు కాలువ పూడిపోయి, అడవిని తలపించే లాగా చెట్లు మొలిసి, రైతులు కాలువ మీద నడవాలంటేనే అవకాశం లేకుండా పలు ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉన్నారు, ఇటీవల ప్రజాసంఘాలు, జిల్లా కలెక్టర్ కి ఎస్సీ కి అర్జీలు ఇచ్చిన నేపథ్యంలో స్థానిక అధికారులు ఈరోజు ఉదయం 12 గంటలకు కాలువలను అధికారులు పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంగా రైతులు కాలువలు ఊడిపోవటం వల్ల నీళ్లు పొలాల మీద ఇళ్ల మీద పడుతున్నాయని తమ బాధ వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే కలుగజేసుకొని కాలవ బాగు చేసి రవాణా మార్గం ఏర్పాటు చేయాలని కోరారు. పరిశీలించిన అధికారుల పేర్లు హేమంత్ కుమార్, నాగార్జునసాగర్ ఓ అండ్ ఎం షిఫ్ట్ డివిజన్ వినుకొండ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు. ప్రజా సంఘాల నుండి వై వెంకటేశ్వరరావు పిడిఎం రాష్ట్ర నాయకులు, బీసీ నాయకులు బాదుగునల శ్రీనివాసరావు, రైతులు కంట రంగారావు, ఏరువా రాజశేఖర్ రెడ్డి, కాసు శ్రీనివాస్ రెడ్డి, వై శంకర్రావు తదితర రైతులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా ..



**మేజర్ న్యూస్ నకరికల్లు**

ప్రభుత్వం ఆదేశాలతో జిల్లా అదికారుల సూచనల మేరకు ప్రతి నెలలో మూడవ శనివారం శుభ్రత–పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా నకరికల్లు ప్రధాన వీధులలో జరుగుచున్న కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న ఇ.వొ.పి.ఆర్.డి. కె.వి.శివప్రసాద్...నకరికల్లు మండలం లోని ప్రతి గ్రామాన్ని ప్రజల సమిష్టి కృషిలో భాగంగా చెత్త రహిత గ్రామంగా తీర్చి దిద్దటమే మనందరి బాధ్యతగా భావించాలి అని ఈ ఓ ఆర్ డి శివ ప్రసాద్ పంచాయతీ కార్యదర్సు లకు సచివాలయం సిబ్బందికి సూచించారు.. ఈ కార్యక్రమం లో సచివాలయ సిబ్బంది, వీఆర్వో పాశం శారద, శివయ్య, నాగలక్ష్మి,ప్రజారోగ్య సిబ్బంది,గ్రీన్ అంబా సిడర్లు తదితరులు పాల్గొన్నారు..

# రోడ్డు విస్తరణ పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టండి - మంత్రి నాదెండ్ల



**తెనాలి, మేజర్ న్యూస్**

పట్టణంలోని పలు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. బుర్రిపాలెం రోడ్డులో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. ముందుగా రైతుబజార్ వెళ్ళి అక్కడ విక్రయిస్తున్న బియ్యాన్ని పరిశీలించారు. అలాగే కూరగాయాల ధరలపై ఆరా తీశారు. అనంతరం రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. విస్తరణ పనులు ఒక ప్రణాళికబద్ధంగా చేయాలని అధికారులకు సూచించారు. అలాగే మధ్యలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లు విద్యుత్ స్థంబాలు, ఇతర షాపులను తొలగించాలని సూచించారు. మురుగుకాల్వలపై కొందరూ వ్యాపారులు ర్యాంప్‌లు ఏర్పాటు చేయడని గమనించి వాటిని పూర్తిగా తొలగించాలని ఆదేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని పలు ప్రధాన రహదారులు విస్తరణ పనులు చేస్తున్నట్లు చెప్పారు. చిన్నపాటి వర్షానికి కూడాపట్టణంలో నీరు నిల్వడం పారిపాటిగా మారిందని చెప్పారు. ఆ పరిస్థిలో పూర్తిగా మార్పు తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. శివాజీచౌక్‌లో రూ.67లక్షల మున్సిపల్ నిధులతో రోడ్డు విస్తరణ పనులు చేస్తున్నట్లు చెప్పారు. పనులు పూర్తి అయితే వర్షపు నీరు నిలిచే అవకాశం ఉండదనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ ఇందుకు చిరువ్యాపారులు కూడా సహకరించాలన్నారు.

# అభినందన సభను జయప్రదం చేయండి

**గుంటూరు మేజర్ న్యూస్:**

అరసం జాతీయ అద్యక్షులు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చిన సందర్భంగా పెనుగొండ లక్ష్మీనారాయణను అభినందిస్తూ జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గుఱ్ఱం జాషువా విజ్ఞానకేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుఱ్ఱం జాషువా విజ్ఞాన కేంద్రం, సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో ఈ నెల 23 సోమవారం సాయంత్రం 6గంటలకు 2/7 బ్రాడీపేటలోని గుఱ్ఱం జాషువా విజ్ఞాన కేంద్రంలో పెనుగొండ లక్ష్మీనారాయణకు అభినందన సభ జరుగుతుందన్నారు. ఈ సభలో అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ, శాసన మండలి సభ్యులు కె.యస్.లక్ష్మణరావు, కేంద్రసాహిత్య అకాడమి అవార్డు గ్రహీత పాపినేని శివశంకర్, సాహితీ స్రవంతి రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యాజీలు పాల్గొంటారన్నారు.

# స్వచ్ఛత.. మన బాధ్యత

**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :**

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని ముప్పాళ్ల ఎంపీడీవో పి జె విలియమ్స్, సత్తెనపల్లి ఎంపీడీవో బి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మూడవ శనివారం నాడు ప్రతి నెల నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయాల వద్ద వ్యర్థాలను తొలగించారు. ఎంపీడీవోలు స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెలా క్రమం తప్పకుండా గ్రామాల్లో వీధులను, మురుగునీటి కాలువలను శుభ్రం చేయాలని ప్రజా ప్రతినిధులకు, పంచాయతీ కార్యదర్శులకు వారు సూచించారు.కార్యక్రమంలో ఆయా మండలాల ఏవోలు, ఈవోపీఆర్డీలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





# దివ్యాంగుల కోసం సమగ్ర శిక్ష వారి ఆధ్వర్యంలోని కార్యక్రమాలను విజయవంతం చేయండి




**గుంటూరు మేజర్ న్యూస్ :**

సమగ్ర శిక్ష గుంటూరు ఆధ్వర్యంలో సహితవిద్య విభాగం గురించి జిల్లాలో పనిచేయుచున్న అన్ని మండలాల్లో గల మండల విద్యాశాఖ అధికారులు వన్ అండ్ టు ఒక్కరోజు సహిత విద్యా కార్యక్రమాల మీద అవగాహన కార్యక్రమం డీసీఈబి నందు నిర్వహించడం జరిగినది. అలానే అవుట్ ఆఫ్ స్కూల్ చిల్డ్రన్ డ్రాప్ అవుట్ చిల్డ్రన్ జాయిన్ చేసే విధానంపై కూడా తగు సూచనలు సలహాలను అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి, తెలియజేసారు.ఈ సమావేశం లో రాష్ట్ర సమగ్రశిక్ష అసిస్టెంట్ కో ఆర్డినేటర్ వనజ, ఉర్దూ డీఐ ఖాసిం అన్ని మండలాల విద్యా శాఖ అధికారులు పాల్గొన్నార్ను

## పరివర్తన భవన్ ఎస్సీ బాలికల వసతి గృహంపై కొరవడిన పర్యవేక్షణ

**గుంటూరు మేజర్ న్యూస్:**

గుంటూరు నగరంలోని పరివర్తన భవన్ ఎస్సీ బాలికల వసతి గృహం నందు బి ఫార్మసీ చదువుతున్న విద్యార్థిని గర్భవతి అయి ప్రసవించింది. కొన్ని నెలలుగా హాస్టల్లో ఉంటున్న విద్యార్థిని గర్భవతి అయి ప్రసవించే దాకా హాస్టల్ వార్డెన్, సోషల్ వెల్ఫేర్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారు అని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధక్షురాలు నవ్య శ్రీ తెలిపారు. ఇలాంటి ఘటనలు కేవలం అధికారులు విద్యార్థులను పట్టించుకోకపోవడం వలనే జరుగుతున్నాయి అని వాపోయారు. ఇంతవరకు హాస్టల్ వార్డెన్ పై విచారణ చేయకుండా, వారి దగ్గర ముడుపులు తీసుకొని వారిని కొనసాగిస్తున్నారు. సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ మధుసూదన్ రావు వారు వచ్చి జిల్లాకు ఐదు సంవత్సరాల అయినప్పటికీ వాళ్ల పనికిరారు హాస్టల్స్ ను విజిట్ చేయకుండా, చేసినట్టు తప్పుడు రికార్డులు ప్రభుత్వానికి ఇస్తున్నాడు. జిల్లా ఆఫీసు కూడా రాకుండా వివిధ ప్రాంతాలను వచ్చే వారి సమస్యలను పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపణలు వచ్చిన నన్ను ఎవరు ఏమి చేయలేరని ఉద్దేశంతో ఇలాంటి విషయాలలో నిర్లక్ష్యం చేస్తున్నారని, మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండాలి అంటే తక్షణమే జిల్లా సోషల్ వెల్ఫేర్ డీడీ మధుసూదన్ రావు, ఏ ఎస్ సి డబ్ల్యూ ఓ చెంచు లక్ష్మిను, హాస్టల్ వార్డెన్ ని తక్షణమే విధులనుంచి తొలగించాలని కోరుతూ గుంటూరు జిల్లా రెవెన్యూ ఆఫీసర్ ఎస్ కె. ఖాజావలికి మెమోరాండం అందచేశారు.

# లోయపల్లి, మిత్తమేడపల్లి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు.




**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**

పల్నాడు జిల్లా,వెల్దుర్తి మండలం, లోయపల్లిలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎమ్మార్వో షేక్ భాష మాట్లాడుతూ., రైతుల భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు షేక్ భాష, రెవెన్యూ సిబ్బంది, అధికారులు, గ్రామ పెద్దలు, ముప్పాళ్ళ శ్రీనివాసరావు, లెక్కల నరసయ్య,గాలి రామారావు, గాలి శివ, గ్రామ రైతులు లు పాల్గొనగా, అనంతరం మిత్తమేడపల్లి గ్రామం నందు ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో స్థానిక కూటమి నాయకులు వడ్ల వెంకటరెడ్డి, జింకల హోనిమిరెడ్డి, వడ్ల అక్కిరెడ్డి, గాలేటి గోపి, గ్రామస్తులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సేవాకార్యక్రమాలకు యువత ముందుకు రావాలి..

**యడ్లపాడు, మేజర్ న్యూస్:**

గ్రామాలలో యువత అన్ని కార్యక్రమాలలో ముందుండి నడిపించాలని, ముఖ్యంగా సేవాకార్యక్రమాల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని శాసనమండలి సభ్యులు కే.ఎస్ లక్ష్మణ్ రావు పేర్కొన్నారు.మండల కేంద్రమైన యడ్లపాడులో సేవే ప్రథమ కర్తవ్యం గా సేవే లక్ష్యంగా బాసట ఫౌండేషన్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ శ్రీ కె యస్ లక్ష్మణరావు, హైకోర్టు మాజీ న్యాయమూర్తి పి.రజనీ హాజరయ్యి సంస్థ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి యడ్లపాడు,లింగారావుపాలెం గ్రామాల పెద్దలు హాజరయ్యారు.. ముందుగా బాసట ఫౌండేషన్ ను హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీమతి పి. రజిని ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్ష కార్యదర్శులుగా ముత్తవరపు రవీంద్ర బాబు ,నూతలపాటి కాళిదాసు, సామినేని శ్రీనివాసరావు వ్యవహరించారు.కార్యక్రమం లో భాగం గా ఎమ్మెల్సీ కె .ఎస్. లక్ష్మణ్ రావు మాట్లాడుతూ యడ్లపాడు, లింగారావుపాలెం గ్రామాల తో తనకున్నటువంటి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఈ విధమైన సామాజిక కార్యక్రమాలు చేసే యువత గ్రామానికే కాదు రాష్ట్రానికే ఆదర్శమని చెప్పారు. ఇలాగే వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి గ్రామంలో కూడా యువత ముందుకు రావాలని కోరారు. అనంతరం మాజీ న్యాయమూర్తి రజనీ మాట్లాడుతూ ఇటువంటి గ్రామాలు దేశానికి ఆదర్శమని అలాంటి వారిని అభినందించడంతోపాటుగా వారికి ఆర్థికంగా చేయూతనివ్వాలని, యువతను, మరి ముఖ్యంగా గ్రామాల్లో ఉన్న యువతను ఇటువంటి సేవా కార్యక్రమాల వైపు మళ్లించడం ఎంతో గర్వకారణం అని చెప్పారు.యడ్లపాడు అభివృద్ధి కమిటీ మరియు విజన్ ఫౌండేషన్ లింగారావుపాలెం రెండు సంస్థలు గత పది సంవత్సరాల నుండి యడ్లపాడు గ్రామంలో మరియు లింగరావుపాలెం గ్రామంలో వివిధ రకాల సేవ




కార్యక్రమాలను నిర్వహిస్తున్నటువంటి విషయం అందరికీ విదితమే. దీనిలో భాగంగా వారు సమ్మర్ ఎడ్యుకేషనల్ క్యాంప్, బీపీ, షుగర్ మరియు ఫిట్స్ మెడికల్ క్యాంప్ మరియు పచ్చదనం పరిశుభ్రత కింద కొన్ని వేల మొక్కలు నాటడం , మరెన్నో గ్రామానికి సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇప్పటివరకు వీటికి వేరువేరుగా కమిటీలు వేసి నిర్వహించడం జరిగింది వీటన్నిటినీ కలుపుకుని ఇప్పుడు బాసట అనే ఒక ట్రస్ట్ ను ఏర్పాటు చేసుకున్నారు ఈ బాసట ట్రస్ట్ కు గౌరవ సలహాదారులుగా పోపూరి గంగయ్య చౌదరి, డాక్టర్ పోపూరి రమేష్ బాబు, నంబూరు నరసింహారావు,డాక్టర్ పోపూరి అనంతలక్ష్మి, ఆలోకం పెద్దబ్బాయి, డాక్టర్ ముత్తవరపు సురేష్ బాబు ను బాసట సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమాన్ని అన్ని తానై ముందుండి నడిపించినటువంటి నూతలపాటి కాళిదాసు ను గ్రామ పెద్దలు మరియు బాసట సభ్యులు మరియు అతిథులు ప్రత్యేకంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీ స్కాలర్స్

# సమ్మిట్‌లో పాల్గొన్న మన్నవ



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు జిల్లా మంగళగిరి దగ్గరలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ లో శనివారం జరిగిన 2వ రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్నవ మాట్లాడుతూ... మారుతున్న సమాజానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు టెక్నాలజీ అభివృద్ధి చెందుతుంది. నూతన టెక్నాలజీ కనుగొనటానికి మీరు చేసే పరిశోధనలకి కూటమి ప్రభుత్వం సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి. ప్రతి ఒక్కరూ టెక్నాలజీ మీద అవగాహన కలిగి ఉండడం నేటి తరానికి ఎంతో అవసరమని మన్నవ మోహనకృష్ణ చెప్పారు.

# టీడీపీతోనే రజకులకు రాజకీయ ప్రాధాన్యం

- ఎమ్మెల్యే గళ్ళా మాధవి వెల్లడి
- బిసి - రజక నాయకుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రజకులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించిన ఘనత టీడీపీదేనని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. శనివారం మంగళ గిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంనందు రాష్ట్రస్థాయి బిసి - రజక నాయకుల ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... రజకుల సంక్షేమానికి ఎన్నో విధాలుగా టీడీపీ కృషి చేసిందని, ఎస్సీ జాబితాలో చేర్చేందుకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపిందని, అధ్యయన కమిటీ వేసిందని, అలాగే దోబీ ఘాట్‌లు, ఉచిత విద్యుత్, ఆదరణ ద్వారా పనిముట్లు అందజేసిందన్నారు. రజకులకు చట్ట సభల్లో రాజకీయ ప్రాధాన్యం కల్పించింది చంద్రబాబు నాయుడు గారే అని, ఆయన రజకుల ఆత్మీయ బంధువని, రజకులు, దూదేకులు, నాయి బ్రాహ్మణులు వంటి సాంప్రదా యవృత్తుల వారికి జీవనోపాధిని పెంచటానికి ఆర్థిక సహాయం చేయాలని బడ్జెట్ లో నిధులు కేటాయించారని, ఇది చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రజకులకు స్వర్ణయుగం అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పునరుద్ఘాటించారు. ఈ ఆత్మీయ సమావేశానికి రజక సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్.వి.ఆర్ & జె.సి.లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**గుంటూరు, మేజర్ న్యూస్:**

చౌడవరం ఆర్.వి.ఆర్.అండ్ జె సి ఇంజనీరింగ్ కళాశాలలో1995 - 99 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం ఘనంగా జరిగింది. పూర్వపు విద్యార్థి స్థానంలో అతిథులుగా ఎమ్.ఎల్.ఏ.లు వెనిగండ్ల రాము, గౌతు శిరీష లు హాజరైనారు.విద్యార్థి దశలో గడిపిన మధుర జ్ఞాపకాలను నెమరువేసుకునే ఈ ఆత్మీయ సమ్మేళనం, జీవితంలో మరువలేని ఒక అమృత ఘట్టం అని ఆర్.వి.ఆర్ %డ% జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కళాశాల పూర్వపు విద్యార్థి, గుడివాడ శాసన సభ్యులు వెనిగండ్ల రాము, విశిష్ట అథిధులుగా కళాశాల పూర్వపు విద్యార్థులు పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష మరియు యార్లగడ్డ వెంకన్న చౌదరి పాల్గొన్నారు. తొలుత ఈ కార్యక్రమంలో అతిథులు మరియు కళాశాల సిబ్బంది చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గుడివాడ శాసన సభ్యులు వెనిగండ్ల రాము మాట్లాడుతూ విద్యార్థికి భవిష్యత్తును నిర్ణయించేది కళాశాల వేదికేనని, ఎడ్యుకేషన్ ఇండస్ట్రీ తో అనుసంధానం చేసుకొంటూ... ఐ టి, ఏ ఐ , ఎమ్ ఎల్, వంటి ఆధునిక టెక్నాలజీలలో నూతన పరిశోధనలు జరపాలని, కళాశాలను ఇన్నోవేషన్ హబ్ గా మార్చేందుకు తనవంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు.విశిష్ట అతిథిగా పాల్గొన్న పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష మాట్లాడుతూ... తమకు ఉజ్వల భవిష్యత్తును అందించిన కళాశాలను మరువకూడదని, రాష్ట్రంలోనే కాకుండా, దేశంలో ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అగ్రస్థానంలో ఉండటం తమకు గర్వకారణమని, ప్రతి విద్యార్థిని శక్తివంతురాలులా మనోధైర్యం తో ముందుకు సాగాలని, జీవితంలో వ్యక్తిగత బాధ్యత మరియు సమాజ బాధ్యత రెండు సమానంగా చూడాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులు కళాశాల యాజమాన్యం, సిబ్బందితో కలిసి వారి యోగ క్షేమాలను తెలుసుకుంటూ, వారి వ్యక్తిగత జీవిత విశేషాలను పంచుకొంటూ, కళాశాల ప్రాంగణంలో కలియతిరిగి, వారి పూర్వపు తరగతి గదులలో విద్యార్థులుగా మారి, తమ పాత జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకుంటూ, ఆనందోత్సాహాల మధ్య సందడిగా గడిపారు. అనంతరం కొంతసేపు కళాశాల విద్యార్థులతో కలిసి ముచ్చటియించారు. వృత్తి, వ్యాపార రీత్యా వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ తాము 25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం సంతోషకరమని, జీవితంలో ఈ రోజు మరువలేని తీపి జ్ఞాపకంగా గుర్తుండిపోతుందని తెలియ జేస్తూ, తమ ఉన్నతికి వేదికైన కళాశాలకు, విద్యార్థులకు సహాయ సహకారాలు అందించేందుకు తాము ఎప్పుడూ సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. తమ కళాశాలలో చదివిన పూర్వపు విద్యార్థులు ఆత్మీయ సమావేశం ద్వారా కలుసుకోవడం ఎంతో ఆనందదాయకం అని, తమ కళాశాలలో విద్యనభ్యసించే ప్రతి విద్యార్థి ఉజ్వల భవిష్యత్తే తమ లక్ష్యమని కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, కళాశాల ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వపు విద్యార్థులకు కళాశాల సిబ్బంది చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్& డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, కళాశాల అలమ్ని సెల్ కన్వీనర్ డా: స్వర్ణశ్రీ, అలమ్ని ప్రెసిడెంట్ రత్న ప్రసాద్ కళాశాల వివిధ శాఖల విభాగాధిపతులు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు సిద్ధాంతాలు ఆచరణీయం

- చేబ్రోలు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు

**చేబ్రోలు, మేజర్ న్యూస్**

ఏసుక్రీస్తు సిద్ధాంతాలను, మార్గా లను ప్రతి ఒక్కరు ఆచరిం చాలని దీనివల్ల సమాజంలో మంచి నడవడిక కలుగుతుందని చేబ్రోలు గ్రామ పంచాయతీ కార్యదర్శి కారసాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన చేబ్రోలు లోని కొత్త పేట మసీదు సెంటర్ ఏరియాలో ఉన్న అంగన్వాడి కార్యాల యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యమంత్రిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్న ప్రతి ఒక్కరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు బైబిల్ సిద్ధాంతాలను ఆచరణీయమని చెప్పారు. ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలంటే బైబిల్ సిద్ధాంతాలను పాటించడం మంచిదన్నారు. ఎన్నో మానవతా సిద్ధాంతాలు, మంచి విధానాలు బైబిల్ లో ఉన్నాయని చెప్పారు. ఈ సమావేశంలో మహిళా పోలీస్ గోవిందమ్మ, చేబ్రోలు అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సెమీ క్రిస్మస్ వేడుకలు సంతోషంగా ఉత్సాహంగా జరుపుకున్నారు.

